రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక

కుమ్మరి మల్లేశ్

అల్వి రామకృష్ణారెడ్డి

రెబ్బెన, నవంబర్ 11 : తెలంగాణ సెపక్ తక్రా రాష్ట్ర సంఘం ఎన్నికల్లో కార్యవర్గ సభ్యులుగా కుమ్మరి మల్లేశ్, రిక్కల వెంకట రామకృష్ణరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో జరిగిన సెపక్ తక్రా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో 2024-28 కాలానికి ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ.. సెపక్ తక్రా క్రీడ అభివృద్ధికి తమవంతుగా తోడ్పాటు అందిస్తామని, క్రీడాకారులు ప్రతిభ చూపి పతకాలు సాధించేలా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సురేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసరెడ్డి, అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికైన వారిని ఒలింపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ నారాయణరెడ్డి, సెపక్ తక్రా టోర్నీ కమిటీ సభ్యుడు భాస్కర్, బాల్ బ్యాడ్మింటన్ సంయుక్త కార్యదర్శి ఎస్ తిరుపతి, సెపక్ తక్రా సంయుక్త కార్యదర్శి శిరీష, జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మారిన వెంకటేశ్వర్లు, సాంబయ్య అభినందనలు తెలిపారు.

‘వివేకవర్ధిని’లో ఫ్రెషర్స్ డే

నృత్యం చేస్తున్న వివేకవర్ధిని కళాశాల విద్యార్థులు

మందమర్రి రూరల్, నవంబర్ 11 : అందుగులపేటలోని సాయి మిత్ర గార్డెన్స్‌లో సోమవారం వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాల(మంచిర్యాల) ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్స్‌కు ఆటపాటలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ముఖ్య సలహాదారు యాదగిరి శేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చదువుతోనే మంచి భవిష్యత్ ఉందని, క్రమశిక్షణతో కూడిన చదువు నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు సుస్థిరమైన అభివృద్ధి కోసం లోతైన జ్ఞానాన్ని కలిగి ఉండాలని, దానిని తమ జీవితంలో అన్వయించుకోవాలని కళాశాల కరస్పాండెంట్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాపోలు విష్ణువర్ధన్ రావు, జిల్లా అధ్యక్షుడు సిద్ధయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్‌వేణు, మండలాధ్యక్షుడు ఉప్పలయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రసన్న పరమేశ్వరాలయంలో జీఎం పూజలు

జీఎం శ్రీనివాస్ దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రెబ్బెన, నవంబర్ 11 : కార్తీక మాసం పురస్కరించుకొని రెబ్బెన మండలం నంబాలలో గల శ్రీ ప్రసన్న పరమేశ్వరాలయంలో సోమవారం బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి మొదటిసారి వచ్చిన వారిని కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సనామనించారు. నంబాల మాజీ సర్పంచ్ చెన్న సోమశేఖర్, కమిటీ సభ్యులు మాసాడి జగన్, చెన్న సాయికుమార్, గ్రామస్తులు అడే శంకరమ్మ, ఇంగు శశికిరణ్, పిర్సింగుల రాజన్న, బొమ్మినేని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జోనల్‌స్థాయి స్పోర్ట్స్ మీట్

విద్యార్థినులు, క్రీడాకారులతో ప్రముఖులు

లక్షెట్టిపేట, నవంబర్ 11 : లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల/కళాశాల మైదానంలో సోమవారం జోనల్‌స్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ, ఆర్థిక అభివృద్ధి శాఖ చైర్మన్ కోట్నాక తిరుపతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ క్రీడల్లో కాళేశ్వరం జోన్ నుంచి సుమారు 15 గురుకులాలకు చెందిన 15 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. వారికి మంచి వసతి, భోజనం కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్యతో కలిసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బియ్యాల తిరుపతి, కౌన్సిలర్ రాందేని సత్యవ్య, జోనల్ ఇన్‌చార్జి అరుణ కుమారి, డీసీవో నాగేశ్వర్‌రావు, ఇన్‌చార్జి పీడీ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లిక, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వర్‌రావు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీలత, గురుకుల విద్యార్థులు, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్

చెన్నూర్ రూరల్, నవంబర్ 11 : చెన్నూర్ మండలం ముత్తరావుపల్లిలో శనివారం జరిగిన హత్య కేసులో జాడి భూమయ్యను అరెస్ట్ చేసినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. చెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ముత్తరావుపల్లి గ్రామానికి చెందిన పైడిపెల్లి మల్లయ్య కొడుకు రాజశేఖర్.. అదే గ్రామానికి చెందిన జాడి భూమయ్య భార్య సౌందర్యతో వివాహేతర సంబంధం పెట్టుకొని ఊరి నుంచి వెళ్లిపోయారు. అప్పటి నుంచి రాజశేఖర్ కుటుంబ సభ్యులపై భూమయ్య కక్ష పెంచుకున్నాడు. రాజశేఖర్-సౌందర్య హైదరాబాద్‌లో ఉంటున్నారని తెలుసుకొని, భూమయ్య అక్కడికి వెళ్లి, వెతికినా ఆచూకీ దొరకలేదు. ఈ క్రమంలో మల్లయ్యను చంపితే రాజశేఖర్ ముత్తరావుపల్లికి వస్తాడని పథకం ప్రకారం శనివారం కొడవలితో నరికి చంపాడు. నిందితుడు భూమయ్య సోమవారం కిష్టంపేట హైవే నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా, పట్టుకున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితుడి నుంచి కొడవలి స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. హత్యకేసును త్వరగా చేదించిన సీఐ రవీందర్, ఎస్ఐ సుబ్బారావును ఏసీపీ వెంకటేశ్వర్లు అభినందించారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి, నవంబర్ 11 : మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు, సెల్యూలార్లపై చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ కోరారు. ఈ మేరకు సోమవారం వరంగల్ సీడీఎంఏకు వినతిపత్రం అందించారు. ఇప్పటికే మున్సిపల్, తహసీల్, ఆర్డీవో కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా పెద్ద భవనాలు నిర్మిస్తున్నా సంబంధిత అధికారులు కన్నెత్తిచూడడంలేదని ఆరోపించారు. అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలని కోరారు.

ఉడాన్ కార్యక్రమం

నస్పూర్, నవంబర్ 11 : మంచిర్యాలలోని శ్రీచైతన్య స్కూల్ లక్ష్మీనగర్ బ్రాంచ్‌లో సోమవారం ఉడాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రాష్ట్రాల సంప్రదాయ దుస్తులు ధరించి, నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్, ప్రిన్సిపాల్ అయూబ్, కో ఆర్డినేటర్ రోజారాణి, ఇన్‌చార్జి కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 11 : విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఏకాగ్రతతో చదువులోనూ రాణించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. గిరిజన రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో గెలిచిన విద్యార్థులను కలెక్టరేట్‌లో సోమవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి కలెక్టర్ అభినందించారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన సంక్షేమ బాలికల క్రీడా పోటీల్లో జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాలకు చెందిన 14-17 ఏళ్ల గల విద్యార్థినులు ఓవరాల్ చాంపియన్‌షిప్, కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్‌లో నిర్వహించిన హ్యాండ్ బాల్ పోటీలు, ఉట్నూర్‌లో నిర్వహించిన ఖోఖో పోటీల్లో బంగారు పతకాలు సాధించారని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం కలుగడంతో పాటు, స్నేహ భావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, గిరిజన సంక్షేమ క్రీడాధికారి మీనారెడ్డి, ఏసీడబ్ల్యూవో ఉద్ధవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగు, శిక్షకులు వి ద్యాసాగర్, రవీందర్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..

జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వరరావుతో కలిసి ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివాసి గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గిరిజనులకు పక్కా గృహాలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, ఆయుష్మాన్ భారత్ కార్డులు, గ్రామాలను మండల, జిల్లా కేంద్రానికి అనుసంధానం చేసేలా రహదారుల నిర్మాణం, మొబైల్ కనెక్టివిటీ, ఇంటర్నెట్, ఆరోగ్య పోషకాహార, విద్య, నైపుణ్య శిక్షణ వంటి మౌలిక సదుపాయాలను కల్పించే ప్రతిపాదనలను రూపొందించి, మూడురోజుల్లోగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవికి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.

క్రీడాకారులతో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, అధికారులు

ఆదర్శం మౌలానా అబుల్ కలాం

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 11 : దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆచరించిన జీవితం అందరికీ ఆదర్శనీయమని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం అబుల్ కలాం జయంతి నిర్వహించారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమాదేవి, డీపీవో భిక్షపతి గౌడ్, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్ : ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్‌లో..

నస్పూర్, నవంబర్ 11 : మంచిర్యాల కలెక్టరేట్‌లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కుమార్ దీపక్ హాజరై, ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, జిల్లా మైనార్టీ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పరిశీలన

మందమర్రి, నవంబర్ 11 : ఈ నెల 17, 18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సోమవారం సీఐ శశీధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. 2064 మంది అభ్యర్థులు హాజరు కానుండగా, పట్టణంలో ఏడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామ సీఐ తెలిపారు.

సర్వేను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

మంచిర్యాల టౌన్, నవంబర్ 11 : మంచిర్యాల పట్టణంలో సమగ్ర సర్వే ప్రక్రియను సోమవారం స్పెషల్ ఆఫీసర్ కృష్ణ ఆదిత్య, కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. పట్టణంలోని ఐదోవార్డు సాయికుంట, 27వ వార్డు రాళ్లపేట ప్రాంతాల్లో పర్యటించారు. సర్వే నిర్వహిస్తున్న ఇండ్లకు వెళ్లి, ఎన్యూమరేటర్లు చేస్తున్న సర్వే తీరును పరిశీలించారు. అనంతరం పలువురు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సర్వేకు అందరూ సహకరించాలని, సర్వే చేస్తున్న సిబ్బంది అడిగిన వివరాలను అందజేయాలని, సర్వే ఫారంలో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ మోతీలాల్, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్ తదితరులున్నారు.

మంచిర్యాల టౌన్ : సర్వేను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ కృష్ణ ఆదిత్య, కలెక్టర్

జైపూర్‌లో..

జైపూర్, నవంబర్ 11 : సమగ్ర సర్వేకు ప్రజలంతా సహకరించాలని ప్రత్యేకాధికారి కృష్ణా ఆదిత్య (ఐఏఎస్) అన్నారు. కలెక్టర్‌తో కలిసి జైపూర్ మండలం శెట్టిపల్లి గ్రామంలో పర్యటించారు. సర్వే ఫారాలు, సూపర్‌వైజర్ల వద్ద ఉన్న రిపోర్టులను పరిశీలించారు. అనంతరం షెట్‌పల్లిలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, కొనుగోలు వివరాలు తెలుసుకున్నారు. వారి వెంట అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, తహసీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మేనేజర్ క్రాంతి, ఎన్యుమరేటర్, సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్ పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియా, సర్‌సిల్క్, మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్నా సర్వేను కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేతో కలిసి ప్రత్యేకాధికారి కృష్ణ ఆదిత్య పరిశీలించారు. ముందుగా సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, కొనుగోలు వివరాలు తెలుసుకున్నారు. వారి వెంట అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, తహసీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మేనేజర్ శ్రీకళ, తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీఎం రాజ్‌కుమార్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పుడ్ పాయిజన్‌పై విచారణ

వాంకిడి, నవంబర్ 11 : మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో అక్టోబర్ 30న ఫుడ్ పాయిజన్‌తో 60 మందికిపైగా విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. కాగా, ఫుడ్ పాయిజన్ నిజనిర్ధారణ పేరుతో కలెక్టర్ అధ్యక్షతన ఓ కమిటీ ఏర్పాటు చేశారు. సోమవారం ఆర్డీవో లోకేశ్వర్ రావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పాఠశాలలో విచారణ చేపట్టారు. ఏఎన్ఎంను మొదలుకొని, సిబ్బందితో పాటు, విద్యార్థులకు వైద్యం అందించిన డాక్టర్, నీటి, ఫుడ్ శాంపిల్స్ తీసుకున్న అధికారులు, అనారోగ్యానికి గురైన పలువురు విద్యార్థినులను ఒక్కొక్కరినీ వేర్వేరుగా పిలిపించి, సుమారు 4 గంటల పాటు విచారించారు. వారి వారి స్టేట్‌మెంట్ నమోదు చేశారు. ఇందులో డీఎంహెచ్‌వో నీతారాం, డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, వాంకిడి తహసీల్దార్ రియాజ్ అలీ, వాంకిడి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, స్థానిక డాక్టర్ వినయ్ కుమార్ అధికారులు హాజరయ్యారు. విచారణ వివరాలను మీడియా అడుగగా చెప్పేందుకు అధికారులు నిరాకరించారు. కనీసం ఫొటో తీసేందుకు కూడా అనుమతించలేదు.

మైనార్టీ, జాతీయ విద్యా దినోత్సవం

చెన్నూర్, నవంబర్ 11 : చెన్నూర్ పట్టణంలోని మైనార్టీ గురుకుల (బాలుర) పాఠశాలలో మైనార్టీ సంక్షేమ, జాతీయ విద్యా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మున్సిపాల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, జడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సాదిక్ అలీ, పాఠశాల ప్రిన్సిపాల్ గోపి, మైనార్టీ నాయకులు అరీఫ్, నిజాముద్దీన్, బషీరుద్దీన్, అన్వర్, అయూబ్, మౌలానా, సర్ఫరాజ్, హైమద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోటపల్లి, నవంబర్ 11 : కోటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి హెచ్ఎం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఉపాధ్యాయులు కొట్టె శంకర్, తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

బెల్లంపల్లి, నవంబర్ 11 : పట్టణంలోని శాంతిఖని గని షాప్ట్ ఆవరణలో మైసమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చండీయాగం, అభిషేకం, గణపతి పూజ చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మందమర్రి ఏరియా ఇన్‌చార్జి జీఎం రాందాస్, ఎస్‌వోటూ జీఎం విజయప్రసాద్, ఏరియా ఇంజినీర్ వెంకటరమణ, ప్రాజెక్ట్ అధికారి అబ్దుల్ ఖాదీర్, గని మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా, రక్షణ అధికారి పీ రాజు, పిట్ ఇంజినీర్ విద్యాసాగర్, ఇంజినీర్ రాంసాగర్, అండర్ మేనేజర్లు సంతోష్, నాగవర్ధన్, పూర్ణచందర్, సంక్షేమాధికారి సత్యనారాయణ, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, దాసరి శ్రీనివాస్, వెంకటరమణ, బడికెల రమేశ్, సిద్ధంశెట్టి సాజన్, ఆవుల రవికిరణ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గోలేటి సీహెచ్‌పీ సందర్శన

రెబ్బెన, నవంబర్ 11 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సీహెచ్‌పీని సోమవారం కార్పొరేట్ క్యాలిటీ జీఎం రవికుమార్ సందర్శించినట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. క్యాలిటీకి సంబంధించిన పలు విషయాలు, బొగ్గు రవాణాకు సంబంధించిన నాణ్యతాపరమైన విషయాలపై చర్చించి, తగిన సలహాలు, సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. ఏరియా పర్యటనకు వచ్చిన ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ భీంరావ్‌జాడే, ఏరియా సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, సీహెచ్‌పీ ఇన్‌చార్జి కోటయ్య, క్యాలిటీ ఇన్‌చార్జి రవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్యూమరేటర్ల పని భారం తగ్గించాలి

కాగజ్‌నగర్, నవంబర్ 11 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ఎన్యూమరేటర్లకు పనిభారం తగ్గించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సర్వే చేసిన కుటుంబాల ఆధారంగా రెమ్యునరేషన్ ఇవ్వాలని, ఎక్కువ మందిని ఎన్యూమరేటర్లను నియమించి, ప్రతి ఒక్కరికీ 100లోపు కుటుంబాలు సర్వే చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఒక ఎన్యుమరేటర్‌కు 150కి పైగా కుటుంబాలను కేటాయించడంతో తలకుమించిన భారంగా మారుతున్నదని పేర్కొన్నారు. ఈ విషయమై కలెక్టర్ ఆలోచన చేసి, ఎన్యూమరేటర్ల సంఖ్యను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండలాధ్యక్షుడు మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు బాజీఖాన్, శిరీష, సురేశ్ పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి

చేపపిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే వినోద్, అధికారులు

తాండూర్, నవంబర్ 11 : మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కంపెల చిన్నయ్య, మత్స్యకార సంఘం సభ్యులు, అధికారులు, నాయకులతో కలిసి బోయపల్లి వెల్మలవాని చెరువులో చేప పిల్లలను వదిలారు. మత్స్యశాఖ ఏడీ సాంబశివరావు, ఏఐఎం రాందాని, ఏసీపీ రవికుమార్, నాయకులు ఎస్ మహేందర్‌రావు, సూరం రవీందర్‌రెడ్డి, సిరంగి శంకర్, ఎండీ ఈసా, సాలిగామ బానయ్య, ప్రభాకర్, తిరుపతి, నారాయణ, మిట్ట వేణుగోపాల్, మహేశ్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, వెంకటస్వామి, మత్స్యకార సంఘం సభ్యులు పెద్దబోయిన రాజేశం, ఉప్పుట్ల సంతోష్, పెద్దబోయిన చిన్న రాజేశం, పెద్దబోయిన మహేశ్, ఉప్పుట్ల రామయ్య, సంఘం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

మంచిర్యాల అర్బన్, నవంబర్ 11 : గంజాయి అమ్ముతున్న మంచిర్యాల హమాలివాడకు చెందిన షేక్ హుస్సేన్‌ను అరెస్ట్ చేసినట్లు సోమవారం మంచిర్యాల ఎక్సైజ్ సీఐ జీ గురువయ్య తెలిపారు. హమాలివాడ ఏరియాలో గంజాయి అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు విజయనగర్ కాలనీ వద్ద షేక్ హుస్సేన్‌ను పట్టుకొని తనిఖీ చేశారు. అతని వద్ద 115 గ్రాముల ఎండు గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపర్చి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఎస్ఐలు శంకర్, వెంకట రమణ, సిబ్బంది ప్రసాద్, మహేశ్, ఉమారాణి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటిస్ మేళా

మందమర్రి రూరల్, నవంబర్ 11 : మండలంలోని స్థానిక ఐటీఐలో సోమవారం నిర్వహించిన ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా (పీఎంఎన్ఏఎం)కు స్పందన లభించింది. మేళాకు 54 మంది హాజరవగా, మేధా సర్వో డ్రైవ్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్, ఆదర్శ ఆటోమొబైల్ ప్రైవేట్ లిమిటెడ్ కరీంనగర్ తదితర కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మెరిట్ ఆధారంగా త్వరలోనే అర్హులను ఎంపికచేసి, జాబితా వెల్లడిస్తామని కంపెనీల ప్రతినిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ జీ దేవానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ మేళాల ద్వారా కల్పిస్తున్న అవకాశాలను యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పిల్లలు బాగా చదువుకోవాలి

మంచిర్యాల అర్బన్, నవంబర్ 7 : పిల్లలు బాగా చదువుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వాలని మంచిర్యాల జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారం రెడ్డి సూచించారు. పాత మంచిర్యాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం బాల కార్మికులు నిర్మూలనపై న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం బాల కార్మికుల హక్కులు, బాల్య వివాహాలు, విద్యా హక్కు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెరిగిన పెన్షన్ సవరించాలి

శ్రీరాంపూర్, నవంబర్ 11 : సింగరేణిలో పనిచేసి 11వ వేజ్ బోర్డు పరిధిలో ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు వెంటనే పెరిగిన పెన్షన్ సవరించి, అమలు చేయాలని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కే సురేందర్‌రెడ్డి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, ఉపాధ్యక్షుడు పెట్టం శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రిటైర్డ్ కార్మికులు పెరిగిన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పెన్షన్ సవరించి ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నరని తెలిపారు. వెంటనే 11వ వేజ్ బోర్డు రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ పెంచాలని, అలాగే 2023-24లో పనిచేసి విరమణ పొందిన కార్మికులకు సంస్థ నుంచి రావాల్సిన లాభాల వాటా, టర్మినల్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు మెడికల్ కార్డు రెన్యువల్, లైఫ్ సర్టిఫికెట్‌ను వెబ్ పోర్టల్ ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని కోరారు.

విద్యార్థి ఆత్మహత్య

జైపూర్, నవంబర్ 11 : మండలకేంద్రానికి చెందిన విద్యార్థి ఎల్కపల్లి మనోజ్‌కుమార్ (16) కడుపున